"మధురమైన పిల్లలూ - మీరు ఆత్మిక యోధులు, మీకు తండ్రి నుండి జ్ఞానమనే చాలా పెద్ద-పెద్ద బాంబులు లభించాయి, వాటి ద్వారా మాయ శత్రువుపై విజయాన్ని పొందాలి"

ప్రశ్న:- ఏ రహస్యాన్ని అర్థం చేసుకోవడము ద్వారా మీరు నిశ్చింతా చక్రవర్తులుగా అయ్యారు?

జవాబు:- మొత్తం డ్రామా రహస్యాన్ని అర్థం చేసుకోవడం ద్వారా నిశ్చింత చక్రవర్తులుగా అయ్యారు. ఇప్పుడు మీకు తెలుసు, మనం పాత లెక్కాచారాలను సమాప్తం చేసుకొని 21 జన్మల కోసం జ్ఞాన యోగాలతో మన జోలిని నింపుకుంటున్నాము. మనము శివబాబాకు మనవలము, బ్రహ్మా బాబాకు పిల్లలము... కనుక ఏ విషయం గురించి చింతించాలి.

గీతము:- భాగ్యాన్ని మేల్కొల్పుకొని వచ్చాను...

ఓంశాంతి. తండ్రి కూర్చుని అర్థం చేయిస్తారు, నా ప్రియమైన పిల్లలూ, మీరు గుప్త సైన్యము మరియు పిల్లలైన మీకు జ్ఞానమనే తుపాకీ మందు, జ్ఞానమనే పెద్ద-పెద్ద బాంబులు లభిస్తున్నాయి. మీకు తెలుసు - ఇది అదే గీతా అధ్యాయము అనగా అదే డ్రామా పాత్ర మళ్ళీ నడుస్తుంది. ఒక్క గీతా శాస్త్రానికే మహాభారత యుద్ధంతో కనెక్షన్ ఉంది. పిల్లలైన మీరు గుప్త సైన్యము. బాంబులు రిఫైన్ అవ్వాలి అని ఏ విధంగా వారు అభ్యాసం చేస్తున్నారో, అదే విధంగా శివబాబా కూడా అంటారు, బ్రహ్మా ద్వారా మీకు చాలా మంచి-మంచి జ్ఞానమనే బాంబులను ఇస్తున్నాను. కావున గీత పాత్ర మళ్ళీ నడుస్తుంది మరియు స్వర్గం యొక్క దైవీ రాజ్య స్థాపన జరుగుతుంది అని మీరు మనుష్యులకు మంచి రీతిలో శంఖధ్వని చేయండి. పిల్లలైన మీరు మీ కొరకు రాజ్యస్థాపన చేసుకుంటున్నారు. ఆ సైన్యం రాజా, రాణిల కోసము శ్రమిస్తుంది, మీరు మీ కోసమే మాయపై విజయాన్ని పొంది 21 జన్మల రాజ్యాధికారాన్ని 5000 సంవత్సరాల క్రితం వలె తీసుకుంటారు. తప్పకుండా మనం మన భాగ్యాన్ని తయారుచేసుకుంటున్నామని మీ బుద్ధిలో ఉంది. వారైతే అల్పకాలము కొరకు పెద్ద వేతనాలు తీసుకుంటారు. ఇక్కడ మీరు ప్రతి ఒక్కరు మీ కోసం 21 జన్మల ప్రారబ్ధాన్ని తయారుచేసుకుంటారు. మీరు మమ్మా, బాబాల కన్నా కూడా ఉన్నతంగా వెళ్ళవచ్చు. కానీ మమ్మా, బాబాల కన్నా ఉన్నతంగా ఎవరూ వెళ్ళలేరని వివేకం చెప్తుంది. సూర్య, చంద్రులకు గ్రహణం పట్టినా కానీ అవి విరిగిపడవు. సితారలైతే విరిగి పడతాయి. బాబా అంటారు, నా ప్రియమైన పిల్లలూ, నేను పిల్లలైన మిమ్మల్ని ఎందుకు స్మృతి చేయను. ఇటువంటి చాలా కాలం క్రితం విడిపోయి ఇప్పుడు కలిసిన ప్రియమైన పిల్లలు ఎందుకు గుర్తుకు రారు! కానీ పిల్లలే తండ్రిని స్మృతి చేయడము మరిచిపోతారని అనుభవం చెప్తుంది. స్వయాన్ని ప్రేయసిగా భావించడం కన్నా పిల్లలుగా భావించడం ద్వారానే ఎక్కువ శక్తి లభిస్తుంది ఎందుకంటే ప్రేయసి ప్రియునికి అర్ధ భాగస్వామి అవుతుంది. కొడుకు అయితే తండ్రికి పూర్తి వారసుడవుతాడు కావుననే నాకు జ్ఞానీ ఆత్మలంటేనే ప్రేమ అని బాబా అంటారు. ధ్యానీ ఆత్మకు సాక్షాత్కారం జరగాలనే కోరిక ఉంటుంది, ఎవరైతే రోజంతా బాబా-బాబా అని అంటూ ఉంటారో, వారినే జ్ఞాని అని అంటారు. బాబాకు జ్ఞానం పట్ల చాలా అభిరుచి ఉంటుంది. ఇప్పుడు మీకు జ్ఞానమనే బాంబులు లభిస్తున్నాయి, ఇది కొత్త విషయం కదా. ధ్యానములో చాలా సాక్షాత్కారాలు మొదలైనవి జరుగుతాయి, కానీ వారికి జ్ఞానమేమీ లభించదు. ధ్యానము చెడ్డది అని కూడా బాబా అనరు. భక్తి మార్గములో సాక్షాత్కారం జరిగితే సంతోషిస్తారు, కానీ ముక్తిధామంలోకి వెళ్ళలేరు. మీరు నా ధామంలోకి వచ్చేవారు అని బాబా అంటారు. ఈ జ్ఞానం ద్వారా మనం భవిష్యత్తులో రాకుమారులుగా అవుతామని మీకు తెలుసు. ఈ కళ్ళతో చూడడానికి దేవతలైతే ఇక్కడ లేరు. చిత్రాలైతే ఉన్నాయి కదా. కృష్ణుడిని మీరు చూస్తారు, అక్కడ రాకుమారుడు-రాకుమారి యొక్క ఆట పాటలు జరుగుతాయి అనగా బాల లీలలను కూడా చూస్తారు. కానీ మహారాణిగా ఎప్పుడు అవుతారు, ఆ రాకుమారుడు ఎప్పుడు లభిస్తాడు? అదైతే తెలియనే తెలియదు. మనం భవిష్యత్తులో మహారాణిగా అవుతున్నామని నిశ్చయం కలిగించడానికి బాబా సాక్షాత్కారం చేయిస్తారు. అక్కడ మన ఆత్మ మరియు శరీరము రెండూ పవిత్రంగా ఉంటాయని జ్ఞానం ద్వారా కూడా అర్థం చేసుకోవచ్చు. ఈ "హమ్ సో" అన్న మంత్రము, అది ఈ సమయానిదే. శివబాబాను స్మృతి చేయడం ద్వారా శక్తి లభిస్తుంది. హాతమతాయి ఆటను చూపిస్తారు - నోటిలో నాణెము పెట్టుకోవడంతో మాయ పారిపోయేది. బాబా స్వయంగా చెప్తారు, ఓ ప్రియమైన పిల్లలూ, కార్య వ్యవహారాలు అన్నింటినీ చేసుకోండి కేవలం బుద్ధి ద్వారా తండ్రిని స్మృతి చేయాలి. మీది ఒక్క పరంధామమే. వారు యాత్రలకు వెళ్తారు, అప్పుడు చాలా తిరుగుతూ ఉంటారు. నాలుగు ధామాలూ బుద్ధిలో ఉంటాయి. మీ బుద్ధిలో కేవలం ఒక్క పరంధామమే ఉంటుంది. నీకు ఏం కావాలి అని ఎవరినైనా

అడగండి. ముక్తి కావాలి అని అంటారు. సన్యాసులు కూడా శాంతి కారణంగా ఇళ్ళు-వాకిళ్ళను విడిచిపెడతారు, అడవుల్లోకి వెళ్తారు. మేము జనన మరణాల నుండి విముక్తులవ్వాలి, మోక్షం లభించాలి అని భావిస్తారు. కానీ సదా కోసం ఎవ్వరూ విముక్తులవ్వలేరు. ఇది అనాదిగా తయారై తయారుచేయబడిన డ్రామా. ఈ డ్రామా రహస్యము గురించి ఎవ్వరికీ తెలియదు. క్రియేటర్, డైరెక్టర్, ముఖ్య పాత్రధారి గురించి తెలియదు. ఈ డ్రామాలో పూర్తి నాలుగు భాగాలు ఉన్నాయని మీకు తెలుసు. అలాగని సత్యయుగము ఆయువు పెద్దగా ఉంటుందని కాదు. జగన్నాథపురిలో కుండలో అన్నము నివేదిస్తారు, అది పూర్తి నాలుగు భాగాలుగా అవుతుంది. ఈ ప్రపంచము నాలుగు యుగాల డ్రామాగా ఉంటుంది, దీని ఆది మధ్యాంతాల గురించి మీకు మాత్రమే తెలుసు, ఇది ఒక ఆట. మనమే దేవీ-దేవతలుగా రాజ్యం చేసేవారము, మళ్ళీ మనమే ఓడిపోయాము, మళ్ళీ మనమే విజయం పొందుతున్నాము. ఇది 5000 సంవత్సరాల విషయము. ఇక్కడ ప్రతి ఒక్కరు తమ కోసము పురుషార్థం చేస్తారు. ఎంతగా తమ సమానముగా తయారుచేస్తారో, అంతగా వారికి బాబా మళ్ళీ బహుమానము కూడా ఇస్తారు. బాబా అంటారు, యోగాగ్ని ద్వారా మీ పాపాలు వాటంతట అవే వినాశనమైపోతాయి, నేనేమీ చేయను. మీరు మీ పురుషార్థం ద్వారా రాజ్యాన్ని పొందుతారు, రాజా జనకుడు యొక్క ఉదాహరణ ఉంది కదా. దీనినే సాక్షాత్కారము అని అంటారు.

మనం జీవన్ముక్తిలోకి వెళ్ళేందుకు పురుషార్థం చేస్తున్నామని మీకు తెలుసు, ఇందులో జ్ఞానం యొక్క అవసరం ఉంది. ముక్తిలో మనము ఉండిపోవాల్సిన అవసరం లేదు. మనది ఆల్రౌండ్ పాత్ర. మీరు రైలులో వచ్చేటప్పుడు ఏ విధంగా వయా అహ్మదాబాద్ వస్తారు కదా. అలాగే మనం కూడా జీవన్ముక్తిలోకి వయా ముక్తిధామం వెళ్ళాలి. ఘడియ-ఘడియ పరంధామాన్ని స్మృతి చేయండి. ఆ స్కూళ్ళలో 5-6 గంటలు చదువుతారు, ఇక్కడ అంతగా చదవలేరు, అందుకే ఒక ఘడియ-అర్ధ ఘడియ... అని అన్నారు. అందులోనూ అమృతవేళ మంచిది. స్నానం కూడా అమృతవేళనే చేయడము జరుగుతుంది. ఒకసారి మురళీ విని మళ్ళీ ఈ పాయింట్లను రిపీట్ చేస్తూ ఉండండి. టేపులో మురళీ నింపబడుతుంది. మీరు 15 రోజుల తర్వాత విన్నా కూడా, అలా వినడముతో రిఫ్రెష్ అయిపోతారు. ఏవైనా కొన్ని పాయింట్లు ధ్యానంలో లేకపోతే, అప్పుడు వెంటనే గుర్తుకు వస్తాయి. మురళీ నోట్స్ మీ వద్ద ఉంచుకోవడము మంచిది, ఇది తుపాకీ మందు కదా. చాలామంది పిల్లలైతే నోట్స్ పెట్టుకుంటారు. ఎలాగైతే బారిస్టర్లు, సర్జన్లు తమ వద్ద కూడా చాలా పుస్తకాలను ఉంచుకుంటారు, ఎవరైతే చాలా పుస్తకాలు చదివి ఉంటారో, వారు మంచి మందులు ఇస్తారు. కొందరైతే మంచి రీతిలో నోట్స్ కూడా రాస్తారు, కొందరు నోట్స్ కూడా రాయలేరు. ఇది కూడా మీ కర్మ బంధనము అని బాబా అంటారు. అవి కూడా వికర్మలే. పిల్లలైన మీకు మన రాజధాని స్థాపన జరుగుతోందని తెలుసు. ఎలాగైతే మొదట ఆంగ్లేయులు వ్యాపారం కోసం వచ్చారు, కానీ వ్యాపారం చేస్తూ-చేస్తూ ఏం చూసారంటే, వీరు పరస్పరంలో పోట్లాడుకుంటూ-గొడవపడుతూ ఉన్నారు, మరి మనం మన సైన్యము తయారుచేసి రాజ్యం ఎందుకు తీసుకోకూడదు అని భావించారు. మీకైతే ఇది చాలా సహజము. ఇందులో ఎవరినీ హతమార్చవలసిన విషయం లేదు. మీరు యోగబలముతో రాజ్య భాగ్యాన్ని తీసుకుంటారు. సత్యయుగములో లక్ష్మీ-నారాయణులకు రాజ్యం ఎక్కడి నుండి లభించింది? కలియుగం అనే రాత్రి పూర్తయి మళ్ళీ సత్యయుగం అనే పగలు రానున్నది. పగలులో రాజ్యము, రాత్రిలో విఘ్నాలు వేయడము ఉంటుంది. బాబా వస్తారు కనుక మనం సనాథలుగా అవుతాము. కలియుగము తర్వాత సత్యయుగము వస్తుంది. అనేక ధర్మాల తర్వాత ఒకే ధర్మం ఉంటుంది. ఎవరైతే కల్ప క్రితము రాజ్యాన్ని తీసుకున్నారో, వారే ఇప్పుడు తీసుకుంటున్నారు. దానిని "హెవెన్లీ డైటీ కింగ్డమ్" అని అంటారు. ఇప్పుడిది నరకము మరియు నిర్వాణధామము బ్రహ్మాండము, అక్కడ మీరు అండము వలె ఉంటారు. మీ బుద్ధిలో మొత్తం బ్రహ్మాండము మరియు సృష్టి యొక్క జ్ఞానం ఉంది. ఇది ఎంత సహజమైన విషయము. ముఖ్యమైనది గీతకు సంబంధించిన విషయము. గీతలో భగవంతుని పేరును మార్చేసారు. ఇవి జ్ఞానమనే బాంబులు. ఒక విషయాన్ని యుక్తిగా అర్థం చేయించండి. ఈ సమయంలో అందరూ ఊబిలో చిక్కుకొని ఉన్నారు. బాబా వచ్చి ఊబి నుండి బయటకు తీసేందుకు సాధన చేయిస్తారు. మాయ రెక్కలు తెంచేసింది, ఇక ఎగరలేరు. ఇప్పుడు అందరూ పవిత్రంగా అయి తిరిగి వెళ్ళాలి.

బాబా నుండి మళ్ళీ రాజ్య భాగ్యాన్ని తీసుకునేందుకు మీరు పురుషార్థం చేస్తున్నారు. మీరు సంతోషంగా ఉండాలి అని తండ్రి అర్థం చేయిస్తారు. ఎవరైతే బాగా ధారణ చేసి తమ సమానముగా తయారుచేస్తూ ఉంటారో వారికి చాలా సంతోషము ఉంటుంది. ఎవరైతే నంబరువన్ లో పాస్ అవుతారో, వారికి తప్పకుండా సంతోషము ఉంటుంది కదా. గవర్నమెంట్ కూడా స్కాలర్షిప్ ఇస్తుంది. మీ మాల కూడా తయారుచేయబడింది. 108 మాల కూడా ఉంటుంది, 16108 ది కూడా ఉంటుంది. ఒక బాక్స్ ను తయారుచేస్తారు, అందులో మాలను వేస్తారు. ఈ మాల ఎవరిదో ఇప్పుడు మీరు అర్థం చేసుకున్నారు. రుద్రాక్షమాల అని దేనిని అంటారు. మొదటిది బ్రహ్మ యొక్క మాల. తండ్రి రచనను రచిస్తున్నారు

కదా. ఎవరైతే బ్రహ్మా హృదయం పైకి ఎక్కుతారో, వారే శివబాబా హృదయం పైకి ఎక్కుతారు. ఇది బ్రహ్మా యొక్క మాల. అందరూ పిల్లలే కదా. కావున మొదట వీరి మాల, తర్వాత రుద్ర మాల తయారవ్వనున్నది, మళ్ళీ వెళ్ళి విష్ణు కంఠములో కూర్చబడతారు. ఈ స్వర్గ రాజ్యం ఇప్పుడు స్థాపన జరుగుతుంది. ఈ మనుష్య సృష్టియే స్వర్గముగా మరియు నరకముగా అవుతుంది. స్వర్గములో గాడ్ మరియు గాడెస్ ఉంటారు, దానిని హెవెన్ అని అంటారు. స్వర్గములోనివారే మళ్ళీ నరకములోకి వస్తారు. మళ్ళీ మనం నరకము నుండి స్వర్గములోకి వెళ్తాము. మాయపై విజయము పొంది జగజ్జీతులుగా అవుతాము. మేము ఈ పాత్రను అనేక సార్లు అభినయించాము అని మీరంటారు. కొందరు అంటారు, కేవలం మీరు మాత్రమే స్వర్గము చూస్తారా, మేము స్వర్గాన్ని చూడమా? అందరూ ఏమైనా అక్కడికి వెళ్ళగలరా అని చెప్పండి. అది అసంభవము. ప్రతి ఒక్కరూ తమ సతో, రజో, తమోలలో పాత్రను అభినయిస్తారు. ఇది ఎవ్వరికీ తెలియదు. మన రాజ్యం యొక్క స్థాపన జరుగుతుందని మీకు తెలుసు. మనం స్వర్గానికి యజమానులుగా అవుతున్నాము. డ్రామా మీ చేత తప్పకుండా పురుషార్థం చేయిస్తుంది. డ్రామాలో వీరి ద్వారా మురళీ నడిపిస్తున్నారు. పురుషార్థం చేయకుండా మీరు ఉండలేరు. కూర్చుండిపోలేరు. కల్ప క్రితము ఎలాగైతే మురళీ నడిపించారో, అదే డ్రామానుసారముగా నడుస్తుంది. ఇవి ఎంత గుహ్యమైన విషయాలు. డ్రామా తప్పకుండా రిపీట్ అవ్వనున్నది. మనమైతే నిశ్చింతా చక్రవర్తులము. పరమపిత శివ పరమాత్మ యొక్క మనవలము. వారికి చింత ఏముంటుంది. ఇది రాజయోగము. బాబా అంటారు, ఇప్పుడు పాత లెక్కాచారాలను సమాప్తం చేయండి, వీటి నుండి బుద్ధియోగాన్ని తొలగించండి. మళ్ళీ ఎంతగా జ్ఞానయోగాలతో జమ చేసుకుంటారో, అంతగా మీ జోలి 21 జన్మల కోసం నిండుతూ ఉంటుంది, ఇందులో భయపడే విషయమైతే ఏమీ లేదు. బాబా అయితే ఇచ్చేవారు. వారంటారు, మీది ఏదైతే ఉందో దానిని బలిహారం చేయండి. ఇక్కడేమీ మహళ్ళు తయారుచేసుకునేది లేదు. ఈ ధనంతో ఏమి చేయవలసి ఉంటుంది. కేవలం మూడడుగుల భూమిని తీసుకొని సెంటర్లు తెరుస్తారు. ఇది చాలా అద్భుతమైన యూనివర్శిటీ లేక హాస్పిటల్. ఆ హాస్పిటళ్ళు అయితే అనేకము ఉంటాయి. ఇదైతే ఒకటే హాస్పిటల్. ధార్మిక మనసు కలవారు ఎవరైతే ఉంటారో, వారంటారు, మనుష్యులు సదా ఆరోగ్యవంతులుగా అయ్యేందుకు ఇటువంటి హాస్పిటల్ ను మేము ఎందుకు తెరవకూడదు, బాబా ఆరోగ్యాన్ని, సంపదను ఇస్తారు కావున, బాబా, ఇది మీ వస్తువు, ఎలా కావాలనుకుంటే అలా ఉపయోగించండి అని అంటారు. కావున నిశ్చయం ఏర్పర్చుకుని పూర్తిగా ఫాలో చేయాలి కదా. ప్రతి ఒక్కరు తమ జాతిని వృద్ధిపరుస్తారు కదా. మేము బ్రాహ్మణులము అని మీరు అంటారు, అటువంటప్పుడు అంతా ఎందుకు బదిలీ చేయకూడదు. బాబా 21 జన్మల రాజ్యాధికారాన్ని ఇస్తారు. బాబా సేవలో నిమగ్నమవ్వడము ద్వారా మీరు ఎప్పుడూ ఆకలితో మరణించరు. మనకు ఖర్చు ఏమైనా ఉంటుందా. మీరు కేవలం కడుపు కోసం రెండు రొట్టెలు తింటారు, ఇంకేమి కావాలి. మనుష్యులకైతే చాలా ఖర్చు ఉంటుంది. వివాహాలు-తద్దినాలలో ఎంత ఖర్చు చేస్తారు. మనకు ఏ ఖర్చూ లేదు. మీకు శివబాబాతో నిశ్చితార్థం జరుగుతుంది. పైసా అంత ఖర్చు కూడా ఉండదు. నిశ్చితార్థం చేసుకొని మనం బాబా వద్దకు వెళ్ళిపోతాము. ఇక్కడ కూడా పిల్లలైన మీరు సేవ చేయాలి. మీకు మీ స్మృతిచిహ్నమును చూసి సంతోషము కలుగుతుంది. ఇవి మా బాబా, మమ్మాల స్మృతిచిహ్నాలు మరియు దేవీ-దేవతలైన మన స్మృతిచిహ్నాలు కూడా. ముఖ్యమైన స్మృతిచిహ్నాలు 5-7 ఉన్నాయి, మొట్టమొదట ముఖ్యమైనది శివబాబా స్మృతిచిహ్నము. ఆ ఒక్కరికే అనేక పేర్లు ఉన్నాయి. ఆ తర్వాత సూక్ష్మవతనవాసి అయిన బ్రహ్మా, విష్ణు, శంకరుల స్మృతిచిహ్నాలు ఉన్నాయి, ఆ తర్వాత మనుష్య సృష్టిలో సంగమయుగీ జగదంబ, జగత్పితలు మరియు శక్తులైన మీరు అనగా పిల్లలు ఉన్నారు మరియు సత్యయుగములో లక్ష్మీ-నారాయణులున్నారు, అంతే. ఇకపోతే, అనేక రకాల మందిరాలను నిర్మించారు. వాటిలో ఎంతగా భ్రమించవలసి ఉంటుంది. మీరు అన్ని విషయాల నుండి విముక్తులైపోతారు మరియు ఎంత సంతోషంగా ఉంటారు. మనుష్యుల నుండి దేవతలుగా అయ్యే యూనివర్శిటీ ఇంకెక్కడా లేదు. మీది ఈశ్వరీయ విద్యార్థి జీవితము. మీరు పాస్ అయి బదిలీ అవుతారు. అచ్ఛా!

మధురాతి-మధురమైన సికీలధే పిల్లలకు మాత-పిత బాప్ దాదాల ప్రియస్మృతులు మరియు గుడ్ మార్నింగ్. ఆత్మిక పిల్లలకు ఆత్మిక తండ్రి నమస్తే.

ధారణ కొరకు ముఖ్య సారము:-

1. అమృతవేళ మురళీ విని, మళ్ళీ పాయింట్లను రిపీట్ చేయాలి. మురళీ నోట్స్ ను తప్పకుండా రాసుకోవాలి. సంతోషంగా ఉండేందుకు తమ సమానముగా తయారుచేసే సేవను చేయాలి.

2. బ్రహ్మా బాబా హృదయం పైకి ఎక్కేందుకు జ్ఞాన యోగాలలో చురుకుగా అవ్వాలి. నంబరువన్ గా పాస్ అయి

స్కాలర్షిప్ తీసుకోవాలి.

వరదానము:- డ్రామాలోని సమస్యలను ఆటగా భావిస్తూ ఏక్యురేట్ గా పాత్రను అభినయించే హీరో పాత్రధారి భవ
ఎవరిద్వైతే ఏ కర్మ సాధారణంగా ఉండదో, ప్రతి పాత్ర ఏక్యురేట్ గా ఉంటుందో, వారినే హీరో పాత్రధారి అని అంటారు. ఎన్ని సమస్యలు ఉన్నా, ఎటువంటి పరిస్థితులు ఉన్నా, ఎవరికీ అధీనంగా ఉండకుండా, అధికారిగా అయి, ఆట-ఆటలో దాటేస్తున్నట్లుగా సమస్యలను దాటివేయాలి. ఆటలో సదా సంతోషం ఉంటుంది, ఆట ఎటువంటిది అయినా కావచ్చు, బయటకు ఏడ్చేటువంటి పాత్ర అయినా కావచ్చు కానీ లోలోపల ఇదంతా అనంతమైన ఆట అని ఉండాలి. ఆట అని భావించడము ద్వారా పెద్ద సమస్య కూడా తేలిక అయిపోతుంది.

స్లోగన్:- ఎవరైతే సదా ప్రసన్నంగా ఉంటారో వారే ప్రశంసకు పాత్రులు.